బుద్ధభవన్ రోడ్డు విస్తరణ జరిగేనా?

- దశాబ్దకాలంగా నిలిచిన పనులు

హన్మకొండ చౌరస్తా: రాజకీయ నాయకుల అలసత్వం, నిధుల కొరత లాంటి అనేక కారణాలతో నిలిచిన బుద్ధభవన్ రోడ్డు విస్తరణ పనులు ఈ సారైనా జరిగేనా అన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సుమారు దశాబ్దకాలం క్రితం ప్రారంభమైన విస్తరణ పనులకు ఆదిలోనే ఆటంకాలు ఎదురయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే బుద్ధభవన్ రోడ్డు విస్తరణపై చేసిన ప్రకటనలపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే అడ్డంకులు తొలగించి ప్రణాళిక ప్రకారం రోడ్డును అభివృద్ధి చేస్తారా, గత ప్రభుత్వం మాదిరిగానే అలా ప్రారంభించి వదిలేస్తారా అన్న అనుమానాలను ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

రూ.2 కోట్లు కేటాయింపు

హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ నుంచి కేయూ బైపాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు వేసేందుకు పదేళ్ల క్రితం సీఎం నిధుల నుంచి సుమారు రూ.2 కోట్లు కేటాయించినట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, రాజకీయ గ్రహణం, నిధులు విడుదల కాక పోవడంతో విస్తరణ పనుల ప్రతిపాదనలు ప్రకటనలకే పరిమితమయ్యాయి.


విస్తరించనున్న బుద్ధభవన్ రోడ్డు

అధికమవుతున్న ట్రాఫిక్ సమస్య

నగరం అభివృద్ధి చెందుతున్న వేళ రోజురోజుకు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రోడ్ల విస్తరణ తప్పనిసరి. ఇటీవల జరిగిన వరంగల్ మహానగర మాస్టర్ ప్లాన్‌పై నిర్వహించిన సమీక్షలో ప్రణాళికలు సైతం రూపొందించినట్లు తెలుస్తుంది. కుడా ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షలో కాంగ్రెస్ భవన్ నుంచి బుద్ధభవన్ మీదుగా కేయూ బైపాస్ రోడ్డుకు చేరుకునేలా 40 ఫీట్ల రోడ్డు నిర్మించేందుకు అధికారులు రూపొందించిన విస్తరణకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

విస్తరణకు సహకరించాలి



దశాబ్ద కాలానికి పైగా రోడ్డు విస్తరణకు నోచుకోక బుద్ధభవన్ ప్రాంతం వెనుకబడిపోయింది. రోడ్డు విస్తరణ జరిగినట్లయితే ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే కాకుండా వ్యాపార సముదాయాలు ఏర్పాటయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. రోడ్డు విస్తరణకు బుద్ధభవన్ ప్రాంత ప్రజలు సహకరించాలి.

- దంద్రే రమేష్, బుద్ధభవన్

ఇరుకు రోడ్లతో ఇబ్బందులు



కాంగ్రెస్ భవన్ నుంచి బుద్ధభవన్ మీదుగా కేయూ రోడ్డుకు చేరాలంటే కనీసం అరగంట సమయం పడుతుంది. ఈ రోడ్లపై రాత్రి వేళల్లో వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని రోడ్డు విస్తరణ చేస్తుందని భావిస్తున్నా.

- బాలు, బుద్ధభవన్

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి

హన్మకొండ చౌరస్తా: ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న ప్రారంభమైన బస్సుజాత హనుమకొండకు ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా హనుమకొండలోని వేయిస్తంభాల గుడి నుంచి పబ్లిక్‌గార్డెన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా కాలంలో ఆశ కార్యకర్తల శ్రమను గుర్తించిన డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ లీడర్స్ అనే అవార్డును ప్రకటించిందని గుర్తుచేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు రాగుల రమేష్, ఉప్పలయ్య, ముక్కెర రామస్వామి, బొట్ల చక్రపాణి, సంపత్, ఆశ యూనియన్ నాయకులు పద్మ, శ్వేతచైతన్య, శోభ, శ్రీవాణి, పద్మ, రాజేశ్వరి, రమ, నీరజ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయలక్ష్మి

ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

- టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి

విద్యారణ్యపురి: సమగ్రశిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఆదివారం 23వ రోజుకు చేరుకుంది. హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలోని ఏకశిల పార్కు వద్ద చేపట్టిన దీక్షల శిబిరాన్ని హర్షవర్ధన్‌రెడి సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్రశిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సూచించారు. రెండు దశాబ్దాలుగా విద్యాశాఖలో చాలీచాలని వేతనాలతో కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్నారని గుర్తుచేశారు. అలాగే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ల అధ్యక్షులు జనార్దన్, సతీష్‌కుమార్, హడుప్సా బాధ్యుడు బుచ్చి బాబురావు.. సమ్మెకు సంఘీభావం తెలిపారు. దీక్షలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు దొనికల శ్రీధర్‌గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎండీ.షఫీ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు సన్మానం



హసన్‌పర్తి: ఇటీవల కశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన ఆరెపల్లికి చెందిన క్రీడాకారులు ఎస్‌కే.గుల్నాస్, బి.లక్ష్మీప్రసన్నను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అభినందించారు. సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ కాలనీల సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కాశోజీ సెంటర్: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ -2025వ సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను డీఈఓ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఏ.గోవిందరావు, ఉపాధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ డి.మహేందర్ రెడ్డి, మండల బాధ్యులు ఆనందచారి, సదానందం, శ్యాంసుందర్, మన్మోహన్, నరసింహారావు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హన్మకొండ చౌరస్తా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ 2025వ సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కాకాజీకాలనీలోని ఎస్ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగపురి సారయ్య మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ సౌకర్యం, రెండో పీఆర్‌సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, సుధీర్ బాబు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పరిన పుల్లయ్య, సంఘం బాధ్యులు అన్వర్ హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, రాంమనోహర్, నర్సయ్య, వెంకటేశ్వర్లు, అశోక్, సారంగపాణి, శ్రీలత, స్వర్ణలత, జయమ్మ, కుమారి, లక్ష్మి, వరలక్ష్మి, పెన్షనర్లు పాల్గొన్నారు.

బీసీలకు ప్రభుత్వం న్యాయం చేయాలి


బీసీ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గం

- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్

కేయూ క్యాంపస్: బీసీల కులగణన తర్వాత వెంటనే ఎలాంటి అభ్యంతరాలు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ప్రకటించి బీసీలకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగం ఉన్న బీసీల పట్ల రాజకీయ పార్టీల వివక్ష కొనసాగుతోందన్నారు. బీసీల జనాభా 60శాతం వరకు ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ రంగాల్లో కేవలం 27శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీని వేణుగోపాల్ ప్రకటించారు. బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇన్‌చార్జ్‌గా ఆరెగంటి నాగరాజు, కేయూ అధ్యక్షుడిగా సుమన్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా భీమన్న, కోశాధికారిగా రవితేజ, ఉపాధ్యక్షులుగా రతన్, గణేష్, అజయ్‌సింగ్, సహాయ కార్యదర్శులుగా సాంబరాజు, రాఘవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గణేష్, కార్యవర్గ సభ్యుడిగా హర్షవర్ధన్, గౌరవ అధ్యక్షుడిగా కేయూ పాలక మండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజును ఎన్నుకున్నారు. బీసీ విద్యార్థి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మడిశెట్టి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కురిమిళ్ల శ్రీనివాస్, స్కాలర్లు శృంగారపు విష్ణు, పాషా, అభిరామ్, రాజ్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు


రాజేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: హైదరాబాదులో ఇటీవల జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు -2024 వేడుకల్లో అంకాలజీ, హిమటాలజిస్ట్ డాక్టర్ బొల్లం రాజేష్ అవార్డు పొందడం అభినందనీయమని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి అన్నారు. నగరంలోని హంటర్ రోడ్డులో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఓసీ సంఘాల ఆధ్వర్యంలో రాజేష్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసర విజయ్‌చందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు చెందిన రాజేష్.. క్యాన్సర్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొంది రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాకు గర్వకారణం అన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ఇటీవల కాలంలో చాపకింద నీరులా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల నాయకుడు గట్టు మహేష్ బాబు, వెలమ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గుజ్జ ప్రభాకర్ రావు కమ్మ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ, దేవునూరి అంజయ్య, ఓసీ సంఘాల బాధ్యులు అర్జుల కిషన్ రెడ్డి, తోట సంపత్ కుమార్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులపై కేసులు నమోదు చేయాలి

- హైకోర్టు అడ్వకేట్ యశ్వంత్‌కుమార్

ఖిలా వరంగల్: రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, యాక్ట్ 2864ను సవరించాలని హైకోర్టు అడ్వకేట్ మురారిశెట్టి యశ్వంత్‌కుమార్ సూచించారు. శివనగర్ రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య కార్యాలయంలో సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ అధ్యక్షతన ఆర్ఆర్ యాక్ట్ న్యాయ సమీక్షా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా యశ్వంత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మొత్తం 3,388 రైస్‌మిల్లర్లలో 1,177 మిల్లర్లు ప్రభుత్వ బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా అమ్ముకొని మోసగించించాయని, అలాంటి మిల్లుల యజమానులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రభుత్వ ఆస్తి అని అన్నారు. మొగిలిచర్ల సుదర్శన్ మాట్లాడుతూ బ్లాక్‌లిస్టులో పెట్టిన మిల్లులకు రెండోసారి ధాన్యాన్ని మిల్లులకు ఇచ్చిన అధికారులపై కూడా చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆనందరావు, బండి అనిల్‌కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యశ్వంత్‌కుమార్

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

కాజీపేట రూరల్: రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ధ్యేయమని రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ కొత్త మురళీకృష్ణ అన్నారు. కాజీపేటలోని సంఘ్ కార్యాలయంలో కాజీపేట సంఘ్ లోకో రన్నింగ్ బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రైల్వే గుర్తింపు సంఘాల ఎన్నికల్లో ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.రాఘవయ్య నేతృత్వంలో ఎన్ఎఫ్ఐఆర్‌ను రైల్వే కార్మికులు ఆదరించి దేశంలో ప్రథమ స్థానంలో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, లోకోరన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీ మురళి, చైర్మన్ రవి, రిటైర్డ్ లోకో పైలట్ గోవిందరెడ్డిని నాయకులు సన్మానించారు. కాజీపేట రైల్వే సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ, లోకోరన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీ చింత మురళి, చైర్మన్ కె.రవి, జోనల్ యూత్ కమిటీ సభ్యుడు, వర్కింగ్ చైర్మన్ పాక రాజ్‌కుమార్, ట్రెజరర్ పి.సుధాకర్, డివిజన్ వర్కింగ్ కమిటీ మెంబర్ అజీజ్‌పాషా, ఆపరేటింగ్ బ్రాంచ్ చైర్మన్ నర్సింగరావు, సభ్యులు పాల్గొన్నారు.


మురళీకృష్ణను సన్మానిస్తున్న నాయకులు

మెట్టుగుట్టపై మాస శివరాత్రి పూజలు


రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకులు

మడికొండ: మాస శివరాత్రిని పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే, సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక చేశారు. అనంతరం యాగశాలలో గణపతి హోమం, రుద్ర హోమం, నిర్వహించారు. ఆదివారం మాస శివరాత్రి కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివెళ్లి అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణ శర్మ, మణిశర్మ, సాయిశర్మ, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, రొడ్డ దయాకర్, వస్కుల ఉమ, జ్ఞానేశ్వరి, దండిగం శ్రీనివాస్, బోగి కేదారి, భక్తులు సురేష్, భిక్షపతి, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ


పడిపూజలో అయ్యప్ప మాలధారులు, భక్తులు

వరంగల్ చౌరస్తా: మణికంఠ భక్త మండలి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని దుర్గేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గురువారం రవ్వా సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా అయ్యప్పస్వామి దివ్య మహాపడిపూజ జరిగింది. భద్రకాళి దేవాలయ ప్రధానార్చకుడు శేషు నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 33ఏళ్లుగా 108 కలశాలతో, వివిధ రకాల పూలు, పండ్లు, పంచామృతాలతో అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి అభిషేకం, మహా పడిపూజ జరిపించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్, కుటీరం స్వాములు రవ్వా సతీష్, కష్ణ, శ్రీనివాస్, కుమార్, జె.గంగాధర్, కె.లింగేశ్వర్, దివ్వెల పూర్ణ, చిరంజీవి, శ్రీనాథ్, చంటి, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, రామన్నపేట రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద పడిపూజ జరిగింది.

కేయూలో మనుస్మృతి ప్రతుల దహనం

కేయూ క్యాంపస్: డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద మనుస్మృతి ప్రతులను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించటమే నేరమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ స్ఫూర్తితో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భగత్‌సింగ్ స్టూడెంట్స్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 25న మనుస్మృతి వ్యతిరేక శాంతి సమావేశాన్ని నిర్వహించగా మనువాద, మతోన్మాద గూండాలు బీఎస్ఎం విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్ఏ రాష్ట్ర కోకన్వీనర్ గణేష్, జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, యూనివర్సిటీ కన్వీనర్ శివ, సునీల్, శంకర్, సంజయ్, అశోక్ పాల్గొన్నారు.


ప్రతులను దహనం చేస్తున్న డీఎస్ఏ నాయకులు

సంక్షిప్తంగా

ఉచిత వైద్యశిబిరం అభినందనీయం



వరంగల్: పేదలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని వరంగల్ 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజు అన్నారు. వరంగల్ నగరంలోని డాక్టర్స్ కాలనీ -2లో బాలాజీ వెల్ఫేర్ సొసైటీ, వరద వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ, మెడికవర్ ఆస్పత్రి సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించాయి. ఈ సందర్భంగా శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎలాంటి సమస్య లేకున్నా 40 ఏళ్ల వయస్సు పైబడిన వారు తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ, బ్యాంక్ కాలనీ, స్నేహనగర్, మైనారిటీ కాలనీ, వీవర్స్ కాలనీ వాసులతోపాటు డాక్టర్స్ కాలనీ అధ్యక్షుడు శ్రీరాం చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షుడు రమణ, కార్యదర్శి సింగిరికొండ సంతోష్, కోశాధికారి జనార్దన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సింగిరికొండ సురేష్, కార్యదర్శి కిషన్ రావు, కోశాధికారి సోమనాథం, డ్రీమ్ జిమ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గణపతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి బ్రిడ్జిల పనులు పూర్తి చేయాలి

కాజీపేట: అసంపూర్తిగా మిగిలిపోయిన దర్గా కాజీపేట, ఫాతిమానగర్ రైల్వే బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా నాయకుడు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. కాజీపేట మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ నగరానికి ముఖద్వారంగా ఉన్న కాజీపేట బ్రిడ్జి నిర్మాణ పనుల జాప్యం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు గుర్తించాలని కోరారు. సమావేశంలో పి.సర్వయ్య, బానోతు రమేష్, సునీత, ఓరుగంటి రేఖ, తిక్క సాంబయ్య, శంకర్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మడికొండ: రోడ్డు ప్రమాదంలో వల్లెపు గోపి(25) మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, దువ్వ శ్రీకాంత్, పల్లపు అర్జున్, బిల్లా రవీందర్, కంచనపెల్లి వెంకటయ్య, కుర్ల మోహన్, కొప్పుల నవీన్‌యాదవ్, వస్కుల శ్రీనివాస్, నాగరాజు, రమేష్, వినయ్, మద్దెల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

విరమణ ఉద్యోగానికే.. వయస్సుకు కాదు

హసన్‌పర్తి: విరమణ ఉద్యోగానికే.. వయస్సుకు కాదని వక్తలు పేర్కొన్నారు. వివిధ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వేల్పులు ఓదెలు, గోపరాజు కుమారస్వామిని ఉద్యోగ పరపతి సహకార సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగ పరపతి సంఘాల నాయకులు శీలం యాదగిరి, నయీమొద్దీన్, తంగళ్లపల్లి కుమారస్వామి, లక్ష్మీనారాయణ, పావుశెట్టి వెంకటేశం, పావుశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు నాగమళ్ల సురేష్ వర్ధంతిని పురస్కరించుకుని భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్థానికులు మేకల యుగంధర్, ఇమ్మడి రాజేందర్, రవిప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీవీ అశోక్‌కుమార్ సేవలు స్ఫూర్తిదాయకం



వరంగల్ చౌరస్తా: ఉపాధ్యాయుడిగా, కళాకారుడిగా, సామాజిక సేవకుడిగా టీవీ అశోక్‌కుమార్.. నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు కొనియాడారు. వరంగల్ మహబూబియా హైస్కూల్ ఉపాధ్యాయుడు అశోక్‌కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వరరావు, పూర్ణోదయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, బాంబే రైస్‌మిల్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, సుధాకర్ హాజరై టీవీ అశోక్ కుమార్ దంపతులను సన్మానించి ఆయన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు పెన్షనర్స్ డే

హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పెన్షనర్స్ డేను నిర్వహించనున్నట్లు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కుందూరు గోపాల్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ రాంనగర్‌లోని సంఘం కార్యాలయంలో సోమవారం ఉదయం అఖిల భారత 17వ పెన్షనర్స్ డేను నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సిలివేరు చంద్రశేఖర్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పెన్షనర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రత్యేక అలంకరణలో నందీశ్వరుడు

కాజీపేట: ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ఐనవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు మహాదేవుడికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు జరిపించారు. నందీశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకుడు శ్రీనివాస్ శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు శివ - శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బిగ్‌బాస్ ఫేమ్‌కు సన్మానం

హన్మకొండ: బిగ్‌బాస్ ఫేమ్ నబీల్ ఆఫ్రిదీని సామాజిక వేత్త ఈవీ.శ్రీనివాసరావు సన్మానించారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని స్వగృహంలో ఆఫ్రిదీని శ్రీనివాసరావు ఆదివారం కలిసి అభినందించారు. కార్యక్రమంలో మహమ్మద్ ముస్తాక్ నేహాల్, రోషన్ గైక్వాడ్ పాల్గొన్నారు.

ఆరె కటికలను ఆదుకోవాలి

ఖిలా వరంగల్: ఆరె కటికల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని ఆరె కటిక సమాజ్ జాతీయ నాయకుడు రావుల బాలరాజు కోరారు. వరంగల్ రంగశాయిపేటలో ఆరె కటిక సంఘ 16వ వార్షికోత్సవ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి సంఘాలు దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో రావుల ప్రవీణ్, డాక్టర్ మధు, రావుల రాజ్‌కుమార్, రావుల మహేష్, రాజు, నాగరాజు, విజయ్, రావుల సురేష్, కోయల్‌కార్ నందకిషోర్, రావుల నరేష్, నటరాజు, గంగాధర్, అశోక్, శ్రవణ్, భిక్షపతి, నర్సోజీ, సాయి చంద్, వేణు, కృష్ణ, కిషన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని కడిపికొండ శివారులోని ప్రభుత్వ స్థలాల్లో కొద్దిరోజులుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపాలని మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం కోరారు. ఈమేరకు జిల్లా రెవెన్యూ అధికారికి ఆదివారం ఫిర్యాదు చేశారు. స్థానిక అధికారులు లేని సమయంలో, సెలవు దినాల్లో ప్రభుత్వ భూముల్లో భవన అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు సర్వే చేసి ప్రభుత్వ జాగాల్లో కడుతున్న భవనాలను అడ్డుకోవాలని సూచించారు. లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సేవాలాల్ విద్యార్థి సేన కేయూ కమిటీ ఎన్నిక

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ విద్యార్థి సేన యూనివర్సిటీ ఇన్‌చార్జ్ తిరుపతినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేతావత్ కుమార్, ఉపాధ్యక్షులుగా ధరావత్ రవి, బాలాజీ, జాటోతు అలీన్, ప్రధాన కార్యదర్శిగా పవర్ అంజుకుమార్, సహాయ కార్యదర్శులుగా విజయ్, సురేష్, సందీప్ ఎన్నికయ్యారు. సమావేశంలో సేవాలాల్ విద్యార్థి సేన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సిద్దునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పరపతి సహకార సంఘం ఎన్నిక

హసన్‌పర్తి: హసన్‌పర్తి ఉద్యోగుల పరపతి సహకార సంఘం ఎన్నికలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా తంగళ్లపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా వెలిగేటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గూడూరు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా కొప్పుల సదానందం, కార్యవర్గ సభ్యులుగా పోతరాజు సారంగం, గోపరాజు కుమారస్వామి, గుడికందుల కనకస్వామి, వెంగళ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఆకుతోట రమేష్ వ్యవహరించారు.

ఎమ్మార్పీఎస్ దేవన్నపేట శాఖ నూతన కార్యవర్గం

హసన్‌పర్తి: ఎమ్మార్పీఎస్ దేవన్నపేట నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా నందిపాక జగన్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్‌ను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు నందిపాక అరవింద్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల ఉపాధ్యక్షుడు సందెల యాదగిరి, నాయకులు సందెల కోర్నెలు, సందెల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.